


## మీ గెలుపు గ్రామాభి వృద్ధికి తొలి మెట్టు కావాలి

2లో



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 19 డిసెంబర్ 2025 | పేజీలు : 10





## సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం








## కేసులు ముగిసేలా పోలీస్ అధికారులు సహకరించాలి

3లో

# పొట్టి పల్లి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం

## చేసిన మాజీ సీడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్

## సర్పంచులు గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి



జహీరాబాద్, డిసెంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలోని పొట్టి పల్లి గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలో బిఅర్ఎస్ పార్టీ బల పరిచిన నాయకులు శ్యామల మొగులయ్య సర్పంచ్ గా విజయం సాధించగా సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లను సన్మానించి శుభా కాంక్షలు తెలిపిన జహీరాబాద్ నియోజకవర్గం సీనియర్ నాయకులు మాజీ సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండవ విడత స్థానిక ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గెలిచిన బిఅర్ఎస్ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను పొందాలి అన్నారు. సేవాగుణంతో పని చేసే వారికి ప్రజల గుర్తింపు ఉంటుంది అని గుర్తు చేశారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులేనని, గ్రామ పాలనలో వారందరి సేవ వెలకట్టలేనిదని, మీతో పాటు నేను గ్రామాల ప్రగతి లక్ష్యంగా నిరంతరం పని చేస్తాము అన్నారు. ఓటమి పాలైన బి అర్ ఎస్ నాయకులు ఎవ్వరూ అధైర్యపడవద్దని వారందరూ సమయా భావంతో ఉండి గ్రామాల్లో మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సిద్దన్న పాటిల్, సర్పంచ్ శ్యామల మొగులయ్య, ఉప సర్పంచ్ జనార్దన్, మాణిక్ పస్తాపూర్ రాములు శేరి బసవరాజ్ శివకుమార్ పాండు విష్ణు సునీల్ తదితరులు పాల్గొన్నారు.





## మీ గెలుపు గ్రామబి వృద్ధికి తొలి మెట్టు కావాలి ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి నగేష్ షేట్కార్

నారాయణఖేడ్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి )

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే, ఎంపీ సగృహలలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి, ఎంపీ తనయుడు నగేష్ షేట్కార్ లకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుల బృందాలు ఘనంగా సన్మానించి మామ గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వారికి విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే, ఎంపీ సగృహలలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి, ఎంపీ తనయుడు నగేష్ షేట్కార్ లకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుల బృందాలు ఘనంగా సన్మానించి మామ గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వారికి విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా తొర్నల్ యువ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్,ఉప సర్పంచ్ వినోద ఆంబోజి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బస్వారాజ్ పాటిల్, సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి,అశోక్, మైనారిటీ నాయకుడు కలిద్,శివారెడ్డి, రాజప్పదోర, హెూటల్ శివరాజ్, గంగారాం, జగ్గాప్పాదోర, వివిధ నాయకులు పాల్గొన్నారు.

# నమ్మకాన్ని వమ్ము చేయను





## - ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా ఉప సర్పంచ్ కొరంపల్లి రాణి గోపి



కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 18: నాపై నమ్మ కం తో కొల్చారం గ్రామ ఉప సర్పంచ్ గా ఏన్నిక చేసిన అందరికి కొరంపల్లి రాణి గోపి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలలో గెలిచిన 12 మంది వార్డు సభ్యులు గురువారం నాడు బి ఆర్ ఎస్ మద్దతు తో గెలిచిన ఎర్రోళ్ల సంపూర్ణ, కొరంపల్లి రాణి, ఎండుగుల కృష్ణ, చింతల లక్ష్మి, సాతెల్లి శేకులు, నేరల్ల సత్యనారాయణ, వనమాల రాణి, గడ్డం హేమలత 8 మంది సభ్యులతో పాటు కాంగ్రెస్ మద్దత్తు తో గెలిచిన చాకలి భాగేష్, చింతల బాలమణి, కొత్త యాదయ్య, బేగరి ప్రవీణ్ 4 హాజరు కాగా ఎన్నికల అధికారి ప్రభుదాస్ ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తున్నట్టు నియమ నిబంధనలు వివరించగా బి ఆర్ ఎస్ మద్దత్తు తో గెలిచిన 2 వార్డు సభ్యురాలు కొరంపల్లి రాణి ఉప సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. ఒక నామినేషన్ రావడంతో 7 వార్డు సభ్యుడు సాతెల్లి శేకులు ప్రతి పాదించగా 3 వార్డు సభ్యుడు ఎండుగుల కృష్ణ బలపర్చారు. హాజరైన 12 మంది సభ్యులలో 8 మంది సభ్యులు చేతులెత్తి మద్దత్తు తెలుపగా కొరంపల్లి రాణి ఉప సర్పంచ్ గా ఎన్నికైనట్టు ప్రకటించారు. ఎన్నికలో సర్పంచ్ దేవన్న గారి శేఖర్, కార్యదర్శి అంజయ్య, కారోబార్ ప్రభాకర్, లు ఉన్నారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన ఉప సర్పంచ్ కొరంపల్లి రాణి గోపి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజక వర్గం శాసనస భ్యులు సునీతా లక్ష్మా రెడ్డి సహకారంతో పాలక వర్గం ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఉప సర్పంచ్ రాణి తో పాటు వార్డు సభ్యులను మాజీ సర్పంచ్ ఉమా రాజాగౌడ్ శాలువా లతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ లు చెన్నయ్య,చౌరి గారి చిన్నరాములు, నాయకులు భాస్కర్, ముత్యం ప్రవీణ్, సుదర్శన్, సంఘమేశ్వర్, అంజయ్య, వెంకటేష్,యశ్వంత్, శ్రీనివాస్, నాగరాజు, దుర్గ ప్రసాద్, కిరణ్ ఉన్నారు.



# సర్పంచు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు

## అభివృద్ధికి బి.ఆర్.ఎస్ పార్టీయే బ్రాండ్ అంబాసిడర్ అని నమ్మిన ప్రజలు

## ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

**జహీరాబాద్, డిసెంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గంలోని గోడియార పల్లి, ఎదులపల్లి, న్యామతబాద్, సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ లను, ముఖ్య నాయకులను, కార్యకర్తలను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైర్మన్ మాట్లాడు తూ.. ఎన్నికలలో వీరోచితంగా పోరాడి అధికార పార్టీకి ధీటుగా సమాధానం చెప్పిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సన్మానించి, అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైర్మన్ మాట్లాడు తూ.. ఎన్నికలలో వీరోచితంగా పోరాడి అధికార పార్టీకి ధీటుగా సమాధానం చెప్పిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు భూమన్న, మాజి సర్పంచ్ లు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీమార్గమే రాజ మార్గం డిసెంబర్ 21న జాతీయ మెగా లోక్ అదాలత్

## సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్.

**కల్హేర్. 18. డిసెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని రాజీ మార్గమే - రాజ మార్గం చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలి తేది:21-12-2025 నాడు నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో చిన్న చిన్న




కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు మెగా లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. అవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించు కోవచ్చున్నారు., ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి , పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ వారి విజ్ఞప్తి .
యస్ఐ రవి గౌడ్ కల్హేర్

# రాజీ మార్గమే రాజ మార్గం

## జాతీయ లోక్-అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

## కొండాపూర్ సి.ఐ సుమన్ కుమార్.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**
ఈ నెల డిసెంబర్ 21వరకు జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్‌ను కొండాపూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.రాజీ మార్గమే రాజ మార్గమని డిసెంబర్ 21, 2025 (ఆదివారం) వరకు జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సి ఐ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,




క్షణికావేశంలో జరిగిన చిన్న తప్పులు, అనవసర వివాదాలను పరిష్కరించు కోవడానికి లోక్-అదాలత్ ఒక ఉత్తమ అవకాశం అని పేర్కొన్నారు. రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న అన్ని రకాల కేసుల్లో కక్షిదారులు పరస్పర అంగీకారంతో రాజీ పడవచ్చని తెలిపారు.న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఆర్థిక, మానసిక ఒత్తిడులను తగ్గించుకోవడానికి లోక్-అదాలత్ ఎంతో ఉపయోగకరమని, రాజీ ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందని అన్నారు. అనవసర గొడవలకు దూరంగా ఉండి, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.కావున ఈ నెల డిసెంబర్ 21వరకు జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్‌ను జిల్లా ప్రజలు, కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సీఐ సుమన్ కుమార్ కోరారు.

# కేసులు ముగిసేలా పోలీస్ అధికారులు సహకరించాలి

## లోక్ అదాల తీర్పు అంతిమ తీర్పు

## జూనియర్ సివిల్ జడ్జి.. హేమలత

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
రాజీ చేయదగ్గ కేసుల్లో కక్షిదారుల మధ్య ఏకభిప్రాయం కుదిర్చి, చట్టబద్ధంగా కేసులు ముగిసేలా పోలీస్ అధికారులు సహకరించాలని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ హేమలత పేర్కొన్నారు. ఈనెల 21న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో కేసుల పరిష్కారంపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలు క్షణికావేశంలో గొడవపడి, పరస్పర కేసులతో కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృధా చేసుకుంటున్నారని, లోక్




అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకుంటే మనశ్శాంతి లభిస్తుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమమైనదని మరియు దీనిపై మళ్లీ అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉండదనీ స్పష్టంగా తెలియచెప్పారు. 21న నిర్వహించే లోక్ అదాలత్ విజయవంతం చేయడానికి పోలీస్ అధికారులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని జడ్జ్ సూచించారు. సమీక్ష సమావేశంలో ఏపీపీ రాఘవేందర్, ఏపీపీ స్వాతి, ఈజిపిపి సుధాకర్, బార్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, పోలీస్ యంత్రాంగం తరపున నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై మురళి, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై అజీజ్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి కృషి

## సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది శివ కుమార్

## -రాంనాథ్గు గుడ్పల్లి సర్పంచును సన్మానించిన సంగారెడ్డి వీరశైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా కమిటీ






**సంగారెడ్డి , డిసెంబర్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-** సమాజాభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని సంగారెడ్డి వీరశైవ లింగాత్ లింగ బలిజ జిల్లా అధ్యక్షులు శివకుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని రామ్నాథ్ గుడిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కే బసవరాజును సంగారెడ్డి జిల్లా కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది. అందులో భాగంగా అందులో సన్మాన కార్యక్రమంలో అధ్యక్షత వహించిన శివకుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు . కొత్తగా ఎన్నుకోబడిన కే బసవరాజును సంగారెడ్డి జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని వీరు శివలింగత్ లింగ బలిజ నాయకులు ఎక్కడ ఉన్న మంచి పేరు తెచ్చుకుంటారని, ప్రజలకు సేవ చేయడంలో ముందుగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.

రామ్నాత్ గుడపల్లి సర్పంచ్ గా గెలిచిన బసవరాజు ఆయన అభినందిస్తూ రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉందని ఊరుకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఆయనకు ఓటీ వేసి గెలిపించిన ప్రజలను ఆయన అభినందించారు. మునుముందు ఆయన ఉన్నత పదవులను అది ,రోహించాలని ఆయన ఆశ భవాని వ్యక్తం చేశారు. సేవ చేస్తే ప్రజలు తన వెంట ఉంటారని ఆయన ఉద్బోధించారు .

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివకుమార్, గౌరవ సలహాదారులు పృథ్వీరాజ్ , ధనుంజయ గోవురాజు జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎం అశోక్ బాబు , జిల్లా కమిటీ నాయకులు భరతప్ప , సంగన్న చంద్రశేఖర్, ఖమ్మం పల్లి శివకుమార్ , చంద్రప్ప, నవీన్, జగదీశ్వర్,, మల్లికార్జున్ శెట్టి, రామ్నాథ్ గుడిపల్లి గ్రామ సర్పంచ్ బసవరాజ్ , వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెబల్స్ లేకుంటే పేట సర్పంచ్ పీఠం కాంగ్రెస్ దే..

**పేట 14 వార్డు లలో 12 కాంగ్రెస్ ఖాతాలోనే స్వల్ప ఓట్లతో చేజారిన సర్పంచ్ పీఠం..**

**కార్యకర్తలే కాంగ్రెస్ బలం..**

**ఏం ఎల్ ఏ డాక్టర్ పట్లొల్ల సంజీవరెడ్డి..**





పెద్ద శంకరంపేట్ మండలంలో జరిగిన మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి అన్నారు. స్థానిక నాయకుడు మురళి పంతులు ఇంట్లో స్థానిక సంస్థల్లో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఘనంగా సన్మానం చేశారు.. కొన్ని గ్రామాల్లో ఫలితాలు ఏ విధంగా ఉన్న కార్యకర్తలు ప్రజల్లో ఉండాలని వారికి అండగా నేనుంటానని అన్నారు.. ఈ సందర్భంగా మండలంలో గ్రామపంచాయతీ లకు ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లకు ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అసురీ మురళి పంతులు, దానం పల్లి నారాయణ గౌడ్, దాచ సంగమేశ్వర, పెరుమాండ్లగౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర రాజు గౌడ్, సుభాష్ గౌడ్, రవీందర్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..